## ఫెంగ్ షుయి



### స్తంభాలపై ఉన్న ఫ్లాట్లతో ఇబ్బంది

గ్రామాల్లో ఉన్న వారికందరికీ దాదాపుగా స్వంత ఇల్లు ఉంటుంది. కనీసం చిన్న గుడిసె అయినా ఉంటుంది. మారుతున్న జీవన విధానాలు, పెరుగుతున్న సాంకేతికత కారణంగా చాలామంది పట్టణాలకు, నగరాలకు వలస వెళుతున్నారు. అలా వెళ్లిన వారు అక్కడే ఉండిపోతున్నారు. తమ కంటూ స్వంత గూడు  ఏర్పాటు చేసుకోవాలని కలలు కంటున్నారు. ఈ నేపథ్యంలో అపార్ట్‌మెంట్‌ల సంఖ్య పెరుగుతోంది. అపార్ట్‌మెంట్‌లనేవి గతంలో ఉండేవి కావు. అందువలన వీటికి సంబంధించిన చాలా విషయాలు వాస్తు నిపుణులకు కూడా సరిగా తెలీవు. సాధారణంగా అపార్ట్‌మెంట్‌లలో ఫ్లాట్లు మొదటి అంతస్తునుంచి ఉంటాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో వాహనాలు పార్కు చేస్తుంటారు. అందువలన గ్రౌండ్‌ఫ్లోర్ పిల్లర్స్‌కే పరిమితమై ఉంటుంది. అయితే ఇలా పిల్లర్స్ పైన ఉండే మొదటి అంతస్తులో ఫ్లాట్లు తీసుకోవడం అంత మంచిది కాదు. ఈ ఫ్లాట్ల కింద ఖాళీ స్థలంలో వాహనాలు నిలపడం వలన, అక్కడ అధిక మొత్తంలో శక్తి ప్రసారం జరుగుతూ ఉంటుంది. అందువలన మొదటి అంతస్తులోని ఫ్లాట్లలో ఉన్న వారిలో స్థిరత్వం లోపిస్తుంది. ఇది పెద్ద దోషం కానప్పటికీ, వ్యవహారాలపై ప్రభావం చూపుతుంది. అందువలన పిల్లర్స్‌పైన ఉన్న అంతస్తులో ఫ్లాట్లు తీసుకోకపోవడమే ఉత్తమం. రెండవ అంతస్తులో లేదా దానిపైన ఉన్న అంతస్తుల్లో ఫ్లాట్లు తీసుకుంటే ఎలాంటి దోషమూ ఉండదు.

*

వారం వారం 'ఫెంగ్ షుయి' మీకోసం

## 'సరసి'కత

వైశంపాయనుడు భార్య సుబ్బాయమ్మతో సహా అమెరికా వెళ్లే సన్నాహంలో వున్నాడు. విషయం తెలిసిన వెంటనే అందరూ అతడిని ప్రశ్నించసాగేరు.

''అవును. ఆర్థిక మాంద్యం నుంచి అమెరికాను ఆదుకోవడం ఎలా?'' అనే అంశం మీద స్టేట్సులో ఒక యూనివర్సిటీలో పేపర్ సబ్మిట్ చేశా. దానికి ఆ యూనివర్సిటీ వాళ్లు డాక్టరేట్ లాంటిదేదో పడేస్తారనుకుంటా. ఆనక ఒబామాతో టీకూడా ఏర్పాటు చేశామనో చేస్తామనో చెప్పారు'' చాలా క్యాజువల్‌గా అన్నాడు వైశంపాయనుడు గాల్లోకి చూస్తూ.

### బైబై




అతడు చెప్పింది నమ్మిన వాళ్లూ వున్నారు, నమ్మని వాళ్లు వున్నారు. నమ్మని వాళ్లు కేవలం 99.99 శాతం మాత్రమే!

''సబ్మిట్ చేసింది అర్థం కాక పిలిచుంటారు'' అని కొందరంటే, ''ఏదో వొకటిలే, పీడ విరగడైంది'' అనుకున్నారు కొందరు.

''అన్నయ్య గారు పైకి కనిపించరు గానీ, అంతంత గొప్ప పనులు చేస్తారన్న మాట'' బుగ్గలు నొక్కుకుందొకావిడ సుబ్బాయమ్మ దగ్గర.

''అదేం లేదమ్మా. చాలాకాలం నుంచి మా అబ్బాయి రమ్మంటున్నాడు. వెడుతున్నాం'' అంది సుబ్బాయమ్మ గారు తాపీగా.

(సమాప్తం)


క్లాస్‌రూమ్ తమాషాలు
స్కూల్ గ్రౌండ్ కోపతాపాలు
కాలేజీ తోటల ప్రేమ విహారాలు
యూనివర్సిటీ వ్యక్తిత్వాలు



క్లాస్‌రూమ్ కథలు

వచ్చేవారమే ప్రారంభం